# శూన్యం

కాలం గాయం మాన్పేలోపు
మళ్ళీ రేగుతోంది
రేపటి మీది ఆశని
ఎండమావి చేస్తోంది
మైళ్ళకొద్దీ అడుగులు పడుతున్నాయి గాని
గమ్యం కనిపించడం లేదు.
చెట్టు..పుట్ట..పిట్టలతో
సావాసం నామోషిప్పుడు
యంత్రాలతోటే దోస్తీ.
కాళ్ళతో కాదు చేతివేళ్ళతో
ప్రపంచ యాత్ర..
తరాల మధ్య తేడాలు
తుడిచిపెట్టుకు పోయాయి
డబ్బుది మాత్రమే విశ్వరూపం
దాని ముందు అందరి సాష్టాంగ నమస్కారం!
అనుభూతులులేని
కాగితప్పూ బ్రతుకులు
వెలుగూ చీకటీ ఒక్కటే అయినప్పుడు
బ్రతుకు శూన్యమే కదా?

**- ప్రతాప వెంకట సుబ్బారాయుడు**

**"ఈ కథ నా సొంతం..అనుసరణ కాని..అనుకరణ కాని కాదు..ప్రసారం కాలేదు"**

ప్ర. వెం. సుబ్బారాయుడు

**చిరునామా:**
**ఫ్లాట్ నం:B-40**
**రోడ్ నం:4**
**జె జె నగర్**
**సైనిక్ పురిపోస్ట్**